# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 20 మార్చి, 2024 | పేజీలు : 6




రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి 4

## ప్రతి మహిళ ఓటును సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/నల్లగొండః** ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె టిటిడిసిలోని జిల్లా సమాఖ్య భవనంలో పార్లమెంటు ఎన్నికల స్వీప్ కార్యక్రమాలలో భాగంగా క్రమ బద్ధమైన ఓటరు విద్యపై మహిళా సంఘాలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే నెలలో దేశవ్యాప్తంగా జరగనున్న పార్లమెంటు ఎన్నికలు దృష్ట్యా, ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సరైన నాయకున్ని ఎన్నుకోనే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. సరైన నాయకు డిని ఎన్నుకుంటే మన భవిష్యత్తుతో పాటు, పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. సమాజానికి ఉపయోగపడే పాలసీ లను తీసుకురాగలిగే వారు సమాజానికి కావాలని, అలాంటి వారికి ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. నల్ల గొండ జిల్లాలో పురుషుల కన్నా మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారని ,ఈ ప్రభావం ఎన్నికలలో సైతం కనిపించాలని, అందువల్ల మహిళలందరు తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహిళల్లో ఓటరు అవగాహ నపై చైతన్యం తీసుకువచ్చేందుకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామాలలో ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టినట్లు తెలిస్తే తక్షణమే సి వి జిల్ లేదా 1950 హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఎన్నికలలో ప్రతి ఓటు ముఖ్యమైనదని, అందు వల్ల ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును జాగ్రత్తగా వినియో గించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆ ర్డిఓ నాగిరెడ్డి, జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిషనల్ డి ఆర్ డి ఓ శారద,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగ మణి తదితరులు పాల్గొన్నారు.

### నేరేడుచర్ల మండలానికి

## రూ.50కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్

**ప్రజాపక్షం/నెరెడుచర్లః** తెలంగాణ రాష్ట్ర నిటిపారు దల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి మండలంలోని గ్రామీణ రహదారులు,మంచినీటి నివా రణ కొరకు రూ.50కోట్ల నిధులు మంజూరు చేశారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి తెలి పారు.మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని చిల్లేపల్లి నుండి ముకుందా పురం రహదారికి రూ.20కోట్లు, నేరేడుచర్ల నుండి దూపాడ్ రహదారికి రూ.2 కొట్లు ఆరఅండబిశాఖ ద్వారా నిధులు మంజూరు చేశారని ఆయన తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాలలో సిసిరోడ్డు నిర్మాణ పనులు ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ ద్వారా రూ.2కోట్ల 30లక్షలు మంజూరు అయ్యాయి అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు మంచినీటి కొరత నివారణకు డిఎంఎఫ్‌టి నిధుల రూ.82 లక్షలు బోర్లు, మోటార్లు పైపులైన్లకు మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తికాక ముందే రూ.50కోట్ల నిధులు వివిధ అభివృద్ధి కార్యక్రమా లకు మంజూరు చెసిన ఘనత మంత్రి ఉత్తమ్‌కుమారరెడ్డిదె నని ఆయన అన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, చిల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ రమణారెడ్డి,పారుపల్లి సత్యనారాయణ, జ్యోతిబాబు, భార్గవసైదులు,మామిడి వెంకటేశ్వర్లు,సురేష్ రెడ్డి, సైదులు, కృష్ణారావు,నల్లమల రాకేష్, సోమన్న, వీరచ మానేని కృష్ణయ్య, భాస్కర్, నారాయణరెడ్డి, భాస్కర్‌రావు, శ్రీనివాసు, రామనర్సు, యాదగిరి, నాగరాజు పాల్గొన్నారు.

## అరకొరగా ఉపాధ్యాయుల హాజరు... పట్టించుకోని విద్యాధికారి

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లాలోని మారుమూల మండలమైన చందంపేట మండలంలో అన్ని సదుపా యాలు ఉన్న విద్య పూర్తిగా వెనుకబడే స్థాయికి తీసుకొ స్తున్న ఉపాధ్యాయుడు. మారుమూల ప్రాంతం అవ్వడంతో ఏ అధికారి పాఠశాలకు వచ్చి తనిఖీ చేయరనే దీమాతో పాఠ శాలకు వెళ్లకుండా, విద్యార్థులకు చదువు చెప్పకుండా లక్ష లలో జీతాలు పొందుతూ కాలయాపన చేస్తున్న ఉపాధ్యా యులు. ప్రతి గ్రామంలో విద్యా వ్యవస్థను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మండల విద్యాధికారి. మండలంలోని బాప న్‌మెట్‌తండాలో సినియర్ ఉపాధ్యాయుడు పాఠశాలకొ చ్చిన విద్యార్థులకు చదువు చెప్పకుండా మానేసి వారితో చిత్తు కాగితాలు మోపిస్తూ పాఠశాలలో కాలయాపన చేస్తు న్నారని విద్యార్థులకు గురువుగా ప్రవర్తించే ఉపాధ్యాయుడు నైట్ దుస్తులలో పాఠశాలకు వస్తుంటాడని తన వ్యవహా రంపై పలుమార్లు పై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించు కోకుండా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అను మానాలకు దారి తీస్తుందని స్థానికులు అనుకుంటున్నారు. ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకుండా మండల విద్యాధి కారి మానేజ్ చేస్తూ జీతాలు తీసుకుంటున్నారని తమ పిల్లలకు కనీసం చదువుపై అవగాహన కూడా లేకుండా చేస్తున్నారని దీంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చకుండా తల్లితం డ్రులు ప్రైవేట్ పాఠశాలలకు తమ పిల్లలను పంపుతున్నారని అన్నారు. ఇప్పటికైన ఉపాధ్యా యుడిపై విద్యాధికారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతు న్నారు. మండలంలోని విద్యాధికారికి ముడు పులు అందిస్తే చాలు ఉపాధ్యాయులు పాఠశా లకు వెళ్లకున్నా జీతాలు తీసుకునే వేసుబాటు మండలంలో కనిపిస్తుందని మండలంలో విద్యా ధికారి, ఉపాధ్యాయుడు చేస్తున్న వ్యవహారం రోజురోజుకు ఎక్కువవుతుందని, మండలంలో కొన్ని పాఠశాలలు మూసివేసిన ఇప్పటికి అక్కడ



ఏదో ఒక ఉపాధ్యాయుడికి జీతాలు అందుతాయని ఆరోప ణలు కూడా వినిపిస్తున్నాయి. వీటన్నింటిని జిల్లా విద్యాధి కారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉపాధ్యాయులని మండ లంలో విద్యార్థులు లేని పాఠశాలలో జీతాలు పొందుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రక్షాళన నిర్ణయం అభినందనీయం



**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** గత ప్రభుత్వంలో ఆర్టిఐ చట్టం నిర్వీర్యం అయ్యిందని చట్టం ప్రక్షాళనకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పడం హర్షనీయమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కెవైఆర్ ఫంక్షన్ హాల్‌లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన మంగళవారం ఆర్టిఐ చట్టం, ప్రస్తుత పరిస్థితులుభవిష్యత్ కార్యాచరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వర్రె వేంకటేశ్వర్లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 150 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం హర్షనీయమన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ఉద్యోగులు,మేధావులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆర్టిఐ చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. ఆర్టీఐ చట్టం పై మేధావి వర్గం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పారదర్శక వ్యవస్థ కు సమాచార హక్కు చట్టం కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రమాద కృష్ణారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి,ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మొహమ్మద్ ఖుర్షీద్ పాషా,ఆకవరం మోహనరావు,స్థానిక విలేఖరులు ఎర్ర జాన్సన్,పి.మాధవరెడ్డి,సామల సిద్దులు,దాసి శంకర్,గాదె సోమిరెడ్డి పరిసర ప్రాంతాల ఆర్టిఐ సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం




ప్రజాపక్షం/ హాలియా: మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజు విద్యార్థులకు సూచించారు. హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గత నాలుగు రోజులుగా హాలియా మున్సిపాలిటీ లోని ఇబ్రహీంపేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేసి ఓటు హక్కు పై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని మసీద్ ఆవరణలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం గ్రామంలో ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ నిర్వహించి ఓటు యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యతలను విద్యార్థులు గ్రామస్తులకు వివరించారు.

## నర్సరీలు పరిశీలించిన ఎంపిడిఓ



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంతో పాటు పాచిల్ల గ్రామంలోని నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలను మంగళవారం ఎంపిడిఓ దేవిక పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి దృష్ట్యా నర్సరిలలోని, పల్లె ప్రకృతి వనాలలోని మొక్కలను పరిరక్షించాలని, ప్రతి రోజు మొక్కలకు నీరు అందిస్తూ మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సంరక్షకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అందని వేతనాలు.. ఇబ్బందుల్లో కార్మికులు

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందికి గత ఆరు నెలలుగా వేతనాలు అందక వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్ల పాలన మొదలై నెల గడుస్తున్నా వారికి చెక్కు పవర్ రాకపోవడంతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్లకు డిజిల్ కూడా పోయించలేని స్థితి నెలకొందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ,ఉపాధి హామీ సిబ్బందికి నిధులు విడుదల చేసి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## మానవత్వం చాటుకున్న మిత్రులు



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన చాకలి లక్ష్మయ్య భార్య ఇటీవల మరణించడం జరిగింది. మంగళవారం లక్ష్మయ్య కుటుంబానికి ఆర్థిక సహాయంగా సుద్దాల మిత్రులు పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మయ్య కుటుంబానికి ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలా వెంకటేష్, గూడ మధు, అండెం సంజీవరెడ్డి, గూడ గోపాల్, రాము, రవి, నర్సయ్య, బుచ్చిరెడ్డి, వెంకన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి మల్లు స్వరాజ్యం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రజా ఉద్యమాలకు మల్లు స్వరాజ్యం స్ఫూర్తిగా నిలిచారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్లు అన్నారు. మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టిన స్వరాజ్యం పేద కార్మిక వర్గాల కోసం రాజీలేని పోరాటాలు సాగించిన విషయాన్ని గుర్తు చేశారు. పీడిత ప్రజల కోసం చేసిన ఉద్యమాలు చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, మంగారెడ్డి, వరలక్ష్మీ, రెమడాల పరుశురాములు, రామ్మూర్తి, రమేష్ పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ



ప్రజాపక్షం/డిండి; గర్భిణి, బాలింతల, చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం చేస్తున్న కృషిని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషణ పక్వాడా కార్యక్రమాన్ని పకడ్బందీగా మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపివో అనురాధ అన్నారు. మంగళవారం డిండి మండలంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం అవగాహన కార్యక్రమంలో భాగంగా తౌక్లాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం అలవాటు చేసుకోవాలని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు, గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, బాలామృతంలను సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలకు పౌష్టికాహారం పొందాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డ పౌష్టికంగా వృద్ధి చెందుతారని, గర్భం దాల్చిన మహిళ ప్రసవం వరకు గోల్డెన్ డేస్‌గా పరిగణించి ఆకు కూరలు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో ఖతీజా బేగం, సూపర్‌వైజర్ రమణ, తౌక్లాపూర్ అంగన్‌వాడీ టీచర్లు విమల, రమావెంకట్, ఆయాలు చంద్రమ్మ, సైదమ్మ, కందుకూరు సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు

## నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి నియామకం



ప్రజాపక్షం/నందికొండ : నాగార్జున సాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి గా పులిచర్ల గ్రామానికి చెందిన మోర మధు యాదవ్ ను మంగళవారం నియమించడం జరిగిందని నల్లగొండ జిల్లా యూత్ అధ్యక్షులు రాజా రామేష్ యాదవ్ తెలిపారు. నియామక పత్రాన్ని నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా మోర మధు మాట్లాడుతూ మొదటగా తనను నియమించిన జిల్లా అధ్యక్షులు రాజారమేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తనవంతు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తనను ఆశీర్వదించిన జానా రెడ్డి , రఘువీర్ రెడ్డి, కర్నాటి లింగా రెడ్డి, గడ్డంపల్లి బ్రదర్స్,శేఖర్ రెడ్డి ,రామావత్ శంకర్ నాయక్, పగడాల నాగరాజు, గాలి సైదిరెడ్డి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికి ధన్యవాదములు తెలిపారు.

## రూ.3 లక్షల నగదు స్వాధీనం



ప్రజాపక్షం/నార్కట్ పల్లి: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలక్షన్ కమిషన్ విధించిన విధానాలలో భాగంగా పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై పోలీస్ యంత్రాంగం నిర్వహించిన సోదాలో నగదు పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్ పల్లి ఎస్ఐ అంతి రెడ్డి, తన సిబ్బందితో కలిసి జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించడంతో ఎటువంటి ఆధారాలు లేకుండా పట్టుబడిన రూ.3,04,500 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను సుమారు రూ.32 వేల విలువ గల సరుకును పట్టుకున్నట్లు తెలిపారు.

## నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్‌గా శ్రీనివాస్




ప్రజాపక్షం/వేములపల్లి: వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కుక్కమూడి శ్రీనివాస్‌ను నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల కన్వీనర్‌గా నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంతకుముందు నల్లగొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ మలిదశ ఉద్యమంలో మిర్యాలగూడ పీజీ కళాశాల విద్యార్థులు అందరినీ ఏకం చేసి జేఏసీ నాయకులుగా కీలకంగా వ్యవహరించినందుకు గుర్తించి నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల కన్వీనర్‌గా నియమించామన్నారు. ఉద్యమకారులందరిని ఏకం చేసి వారి సంక్షేమం కోసం విస్తృతంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ఉద్యమకారులందరిని ఏకం చూసి వారి సంక్షేమం కోసం విస్తృతంగా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన టియుఎఫ్ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్‌కు మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంఎల్‌సి బల్మూర్‌ను కలిసిన దినేష్



ప్రజాపక్షం/డిండి; ఎంఎల్‌సి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఎస్‌యూఐ చేపట్టవలసిన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఈవో బొల్లారం భిక్షపతి హెచ్చరించారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బకల్ వాడ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరూ సెల్‌ఫోన్‌లు వాడరాదని సూచించారు. విధి నిర్వహణలో ఉన్న ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట ఎంఈవో బాలాజీనాయక్ ఉన్నారు.

## నూతన తహసీల్దార్‌గా అనురాధ



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; కొండమల్లేపల్లి మండల నూతన తహశీల్దార్‌గా మంగళవారం ఏ కే. అనురాధ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ దివ్యరెడ్డి హైదరాబాద్‌లోని హెచ్ఎండిఏకు బదిలీ అయ్యారు. బదిలీపై వెలుతున్న తహశీల్దార్ దివ్యరెడ్డిని రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికి, నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ అనురాధకు పుష్పగుచ్చాలు ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏ పల్లి తహశీల్దార్ శ్రీనివాస్‌రావు, ఆర్ఐ శ్యామ్ సుందర్‌రెడ్డి, సర్వేయర్ స్వప్న, ఎంపిఎస్‌వో శంకర్, జూనియర్ సహాయకులు శ్రీనివాస్‌యాదవ్, సిబ్బంది సంగీత, కవిత, లక్ష్మీ, నర్సింహా, నరేందర్, శంకర్, మహేష్, వీరయ్య, రామకృష్ణ, నగేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## గోటి తలంబ్రాల పూజ



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని పెద్దబజార్ శ్రీరామ మందిరంలో పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకోని మంగళవారం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ నాగలక్ష్మి దంపతులు అభిషేకం నిర్వహించి గోటి తలంబ్రాల ధాన్యం పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ భక్తులు ధాన్యాన్ని తీసుకోని గోటితో వలిచి ఆలయ కమిటీ సభ్యులకు అందచేయాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తల్లం అశోక్, గుంటూరు చంద్రశేఖర్, రంగా రవికుమార్, సీహెచ్ లింగయ్య, వెంకటేశ్వర్లు, మల్లయ్య, రామ్మూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేతల సంతాపం



ప్రజాపక్షం/డిండి; ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ సీనియర్ నాయకులు అమర జీవి కామ్రేడ్ అబ్దుల్ ఖాదర్ సతీమణి రుఖియాబీ మృతి బాధాకరం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం ఆమె పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళుల ర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సిపిఐ శాఖ కార్యదర్శి శ్రీను, జమీల్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరికలు



ప్రజాపక్షం/నార్కట్‌పల్లి: నార్కట్ పల్లి మండల అధ్యక్షులు కొరివి శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని నార్కట్‌పల్లి టౌన్ లోని బిఆర్ఎస్ నాయకులు, వార్డు మెంబర్లు బిజెపిలో చేరారు.

## పది పరీక్షకు ముగ్గురు గైర్హాజర్

ప్రజాపక్షం/చివ్వెంల: పదవ తరగతి హిందీ పరీక్షకు మంగళవారం మండలంలో ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి గోపాల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రంలో 198 మంది విద్యార్థులకు గాను198, తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రంలో 114 మంది విద్యార్థులకుగాను 111 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. మండల పరిధిలోని ఈ రెండు పరీక్ష కేంద్రాల్లో ఏలాంటి మాస్ కాపింగ్ జరగలేదని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తే చర్యలు

ప్రజాపక్షం/వేములపల్లి: మండలంలోని రావులపెంట గ్రామంలో అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న ఉత్తర్ల మధు తండ్రి నరసింహను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపుపై సోదా చేసి 1,62,000 విలువగల 173 లీటర్ల మద్యాన్ని పట్టుకొని సీజ్ చేశారని అతనిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికలు కీలకం

ప్రజాపక్షం/కోదాడ: భారతదేశ అభివృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికలు కీలకమని సమాచార హక్కు పరిరక్షణ సమితి,ఎన్నికల వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు అన్నారు.మంగళవారం పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాలలో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సులో ఆయన హాజరై మాట్లాడారు.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు కీలకమన్నారు.దేశభవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలలో ఓటు హక్కు ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని సూచించారు.ధనిక,పేద,ఆడ,మగ అనే బేధం లేకుండా 18 సంవత్సరాలు నిండినవారందరికి రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందన్నారు. ఓటును అమ్ముకోకుండా నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు. ప్రతి ఓటు దేశభవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు.ఈసారి జరిగే ఎన్నికలలో యువత కీలకంగా వ్యవహరించాలన్నారు. మీరు ఓటు వేయడంతో పాటు మీ కుటుంబ సభ్యులు,స్నేహితులు,పరిసర ప్రాంత వాసులు పోటీచేసే అభ్యర్థుల్లో నచ్చిన అభ్యర్థికి ఓటువేసేలా ప్రోత్సహించాలని సూచించారు.ఒకవేళ అభ్యర్థులు నచ్చని పక్షంలో నోటాకు ఓటు వేయాలని చెప్పారు.ఎన్నికల సమయంలో నాయకులు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు కుటీల




ప్రయత్నాలు చేస్తారని ఆ ఉచ్చులో పడవద్దన్నారు.డబ్బులు,మద్యం,ఇతర వస్తువులు పంపిణీ చేస్తూ ప్రలోభ పెట్టేవారిని సి విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా సీ విజిల్ యాప్ పనితీరు, దాని డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించే విధానాన్ని వివరించారు.కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ,డియస్పీ శ్రీధర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్,అడ్వకేట్ కన్నెబోయిన ఉషారాణి, వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంతవెంకటరెడ్డి, నల్లగొండ కో ఆర్డినేటర్ సిరికొండ శ్రీనివాస్,ఎస్ఐ రంజిత్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక నాయకులు చందా శ్రీనివాస్, మేకల శ్రీహరి,కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్: కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు.మంగళవారం మండలంలోని గోపాలపురం గ్రామంలో సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాంనవాబు పరిపాలనలో ఎన్నోన్నో దురాగతాలు,దుర్మార్గాలు,స్వేచ్ఛ వాయువులేని చీకటి రాజ్యం,వెట్టిచాకిరిసాంఘీక ఆర్థిక దోపిడి ప్రజలకు ప్రాణ రక్షణ లేని బానిస యుగాలనాటి దుర్మార్గమైన టువంటి పాలనా కాలంలో బంధుకు చేపబట్టి భూస్వాములు,నైజాం రజాకార్లను తరిమికొట్టిన వీరవనిత మల్లు స్వరాజ్యం అన్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సిద్దిలవెంకటయ్య,చందాల భిక్షం,మీగడ రాములు,బండి గోపి,కాల్వ వెంకటేశ్వర్లు, అన్నపునేని మాధవరావు, అనంతుల వెంకట నారాయణ,కోటేశ్వరరావు,సైదులు,వెంకటేశ్వర్లు,రాములు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నేరేడుచర్ల: కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతిని పట్టణంలోని సిపిఎం కార్యాలయం అరిబండిభవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.కామ్రేడ్ స్వరాజ్యం చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే కమ్యూనిస్టుభావాలు అలవర్చుకుని సొంత గ్రామంలో పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి కూలీరేట్లు పెంపుతో మొదలైన ఆమె విప్లవ జీవితం 8 దశాబ్దాలుగా కొన సాగించారన్నారు.నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని దొరల దుర్మార్గాలకు, నైజాం రజాకార్ల ఆగడాలను ఎదుర్కొని విప్లవోద్యమంలో తనదైన ముద్ర వేసుకున్న అలుపెరగని పోరాటయోధురాలుగా పేరొందినన్నారు. ఎర్రజెండానే శ్వాసగా పోరాటమే ఆయుధంగా 19461948 వరకు జరిగిన వీరోచిత రైతాంగ పోరాటంలో ఆమె కీలకపాత్ర పోషించిందన్నారు. 1978, 1983లో రెండు పర్యాయాలు తుంగుతుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందారన్నారు.ఆమె ఆశయ సాధన కోసం ఎర్రజెండా బాటలో ప్రతిఒక్కరు నడవాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్,కందగట్ల అనంత ప్రకాష్,సిరికొండ శ్రీను,నీలా రామ్మూర్తి,కుంకు తిరుపతయ్య,పాతూరి శ్రీనివాసరావు,తాడోజు శ్రీను,అమరారపు భరత్ పాల్గొన్నారు.



## నా ఇంటిని కూల్చేందుకు అధికారులను పంపారు

### సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి

ప్రజాపక్షం/అనంతగిరి: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని కూల్చేందుకు సహకరిస్తున్నప్పటికి కావాలని ఆర్ డబ్ల్యూ మార్కింగ్ పెట్టిన దానిని కాదని ఇల్లు మొత్తం కూల్చేందుకు అధికార పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి తీసుకవచ్చారని ఈ విషయమై నేను ఎక్కడ ప్రమాణం చేసేందుకు సిద్ధమని సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ఎటువంటి ఆరోపణలు చేయడం లేదని ఆ పార్టీలో ఉన్నటువంటి కొంత మంది గ్రామంలోని నాయకులు చేస్తున్న పనులపై ప్రశ్నిస్తున్నానన్నారు. ఇది కేవలం నాపై వ్యక్తిగత కక్ష అన్నారు. గ్రామంలో మార్కింగ్ పెట్టిన ఇండ్లు ఉన్నాయని వాటిని కూల్చమని నేను ఎక్కడా చెప్పడం లేదని, కానీ కేవలం నా యొక్క ఇల్లు కూల్చేందుకు అధికార యంత్రాంగం మొత్తం రావడమే విడ్డూరంగా ఉందన్నారు.



అధికార పార్టీ నాయకుల ఒత్తిడి లేకుండానే అధికార యంత్రాంగం మొత్తం వస్తుందా అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వ్యతిరేకించనని , ఇప్పటికి అధికారులకు సహకరించేందుకు నేను సిద్ధమేనన్నారు. గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నేను అధికారులపై వాదనకు దిగానని అదినా నైజం అంటూ మాట్లాడుతున్న నాయకులకు ఆ రోజు కార్యక్రమంలో జరిగిన విషయం తెలియదా, ఒక గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతున్న తరుణంలో గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమం గ్రామ ప్రథమ పౌరుడు ఆధ్వర్యంలో జరుగుతుందా? ఆ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో జరుగుతుందా చెప్పాలన్నారు.ప్రజాప్రతినిధులకు సరైన గౌరవం ఇవ్వక పోవడంపై ఆ రోజు నేను ప్రశ్నించానని అది ఓర్వలేక నాపై విమర్శలు గుప్పిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు మా పార్టీ తరపున ఎక్కడైనా ఎప్పుడైనా నేను సిద్ధంగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు పెద్దపీట



ప్రజాపక్షం/కోదాడ: కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు రాజ్యాధికారంలో పెద్దపీట వేస్తుందని నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ బాజాన్, సీనియర్ నాయకులు బషీర్‌లు అన్నారు.మంగళవారం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ వైస్ చైర్మన్‌గా ఎంపికైన ఎం.ఏ జబ్బార్‌ను వారు ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, పద్మావతిలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో షేక్ బాగ్దాద్, అలీ,నజీర్,సుజావుద్దీన్,ఖాసీం, వార్డు కౌన్సిలర్ షాబుద్దీన్,షమ్మీ పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాపక్షం/నడిగూడెం: నియోజకవర్గ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి మండలంలోని సిరిపురం నుండి చాకిరాల, సిరిపురం నుండి రత్నవరం వరకు తారురోడ్డు నిర్మాణం కొరకు రూ.3 కోట్ల 50లక్షలు మంజూరు చేయడం జరిగింది.అభివృద్దే ప్రధాన ధ్యేయంగా మరోసారి మంచి మనస్సు చాటుకున్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు మంగళవారం అభినందనలు తెలిపారు.సిరిపురం మాజీ సర్పంచ్ మొక్క వీణభిక్షపతి, ఎంపిటిసి శెట్టి జ్యోతిసతీష్,గ్రామశాఖ అధ్యక్షులు పోలంపల్లి వీరయ్య, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పద్మాతిరెడ్డికి ధన్యావాదాలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/నేరేడుచర్ల: ఈ నెల 20న హుజూర్‌నగర్‌లోని మేళ్లచెర్వు రోడ్డులో గల శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలను కోరారు.మంగళవారం పట్టణంలో జరిగినబిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విస్తృత స్థాయి సమావేశం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అధ్యక్షతన జరుగుతుందని సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వస్కుల సుదర్శన్,ఇనుపాల పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాపక్షం/కోదాడ: 20232024 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా వృత్తి విద్యా సర్టిఫికేట్ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కోదాడ లక్ష్య ఎడ్యుకేషనల్ అకాడమి కో ఆర్డినేటర్ అనంతుల సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తమ అకాడమిలో కోర్సులు ల్యాండ్ సర్వేయర్ ఆరునెలలు, బ్యూటిషియన్ 3 నెలలు, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ 9 నెలలు కోర్సులకు అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు,విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైనవారితో పాటు ఆపై విద్యనభ్యసించిన వారందరికి అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ల్యాండ్ సర్వేయర్ కోర్సులకు , బ్యూటిషియన్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. స్వల్పకాలిక వృత్తి విద్య కోర్సులకు ప్రవేశాలు విడుదల ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. స్వల్పకాలిక కోర్సులు పూర్తి చేసి ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. అడ్మిషన్లకు చివరి తేదీ ఈ నెల 20 తేదీ అని తెలిపారు.మరిన్ని వివరాలకు 9542107771, 7981528312 సెల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**నాబార్డ్ జిల్లా అధికారి వినయ్ కుమార్**



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** రైతులు భూసార పరీక్షలను చేయించుకొని అందుకు అనుగుణంగా వ్యవసాయ మెలుకువలు పాటిస్తే అధిక లాభాలు పొందవచ్చని నాబార్డు జిల్లా అధికారి వినయ్ కుమార్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో అజీవా రైతు ఉత్పత్తిదారుల, మహిళా సంఘ సభ్యులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ప్రొఫెసర్ మధుబాబు, వారి బృందం నాబార్డు తెలంగాణ సౌజన్యంతో 10 రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని 500 మంది రైతులకు శిక్షణ అందించారు. మేలైన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షల ఆవశ్యకత, భూసార సంరక్షణ, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మార్కెట్లో అనుసంధానం వంటి అనేక అంశాలపై అవగాహన కల్పించారు.అంతే కాకుండా రైతు మహిళలకు భూసారపరీక్షలు చేసే విధానాన్ని యంత్రం ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ మధుబాబు, సంఘాల బలోపేతం,వ్యవసాయ మెలుకువలు,పెట్టుబడి తగ్గించి అధిక లాభాలు గడించడానికి అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులు వివరించారు. కేవలం 40 నిమిషాల సమయంలోనే ప్రధాన పోషకాలతో పాటు 11 సూక్ష్మ ధాతుల లభ్యతను పరీక్షించే భూసార యంత్రాన్ని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్ ఆవిష్కరించి ఆజీవా ఎఫ్ పి ఓ కు అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ సంఘాల అభివృద్ధికి నాబార్డ్ అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలియజేశారు. ఇందులో పాల ఉత్పత్తి ,పాల ఉత్పత్తుల తయారీకి కావలసిన కార్యక్రమాలు రూపొందించామన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతు ముంగిటకు వచ్చి అమలు చేసే ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త డా.మంగళ్దీప్ టూటీ వివిధ వరి రకాలు, వాటి విశిష్టతలు, పంటల అధిక దిగుబడికి మెళకువలు మొదలైన అంశాలను వివరించారు. కూరగాయల సాగులో మెళకువలు, రకాలు, యాజమాన్య పద్ధతులపై డా.చైతన్య వివరించారు.పలువురు రైతు మహిళా సభ్యుల సందేహాలకు శాస్త్రవేత్తలు నివృత్తి చేసారు.ఈ కార్యక్రమంలో పీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిమ్మయ్య, అజీవ డైరెక్టర్లు అరుణ, స్వరూప, మౌనిక, అనురాధ మరియు 60 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం



**ప్రజాపక్షం/ఆలేరు :** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని సిపిఎం మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు నల్ల మాస తుల సయ్య, పిక్క గణేష్, జూకంటి పౌల్, బొమ్మకంటి లక్ష్మీ నారాయణ, చౌడబోయిన యాదగిరి, కొండం సుధాకర్ రెడ్డి, తాదూరి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ ఫైనాన్స్ చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ఆలేరు :** రాష్ట్ర ఓబిసి సెల్ అధ్యక్షులు నూతి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఫైనాన్స్ చైర్మన్‌గా నియమించబడిన సందర్భంగా మంగళవారం ఆలేరు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బందరపు మధు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యదర్శులు, కోఆర్డినేటర్లు, వివిధ మండలాల ఓబిసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఎను కలిసిన ఆలేరు కురుమ సంఘం మండల అధ్యక్షుడు

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు కురుమ సంఘం మండల అధ్యక్షుడిగా బండ పర్వతాలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మంగళవారం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కురుమ సంఘం నాయకులు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు ఎగిడి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి జూకంటి రమేష్, ఉపాధ్యక్షులు బండి నాగయ్య, పిక్క శ్రీనివాస్, శ్రీశైలం, పేరపు రాములు, కూల నర్సింహులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం ఖూనీ కాకుండా ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి



**ప్రజాపక్షం / ఆలేరు :** లౌకికవాదం కాపాడాలన్న దేశభక్తి పెరగాలన్న అందరూ సమానంగా ఉండాలన్న దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచారం ముఖ్య కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆలేరు నియోజకవర్గంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది ఎంతోమంది మేధావుల కృషి వల్ల పారదర్శకతతో కూడుకున్నటువంటి వ్యక్తులు చేసినటువంటి సలహాలు సూచనలు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. 2005 సంవత్సరంలో యూపీ ప్రభుత్వం సోనియాగాంధీ నేతృత్వంలో పరిపాలనలో పారదర్శకత పెంచాలని అధికారులు ప్రజలందరికీ జవాబు దారిగా ఉండాలని ప్రజలకు కొన్ని హక్కులు కల్పిస్తూ సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా చూశారని తెలిపారు. దానిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే సీఎం మంత్రులు కులశంకంగా ఆలోచించి తొందర్లోనే మేధావులతో విద్యావంతులతో కలిసి సమాచార హక్కు చట్టాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రతి ఒక్క పౌరుడికి సమాచార హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కృష్ణారెడ్డి, సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శి కుర్షిత్ పాష తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బిఆర్ఎస్‌ని క్లీన్ స్వీప్ చేస్తాం...



**ప్రజాపక్షం / భూదాన్ పోచంపల్లి :** మండలంలో బిఆర్ఎస్ పార్టీని క్లీన్ స్వీప్ చేస్తామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టి మూడు నెలలకే వినూత్నమైన మార్పు కనబడుతుందని ప్రజలకు ప్రభుత్వం పట్ల పూర్తి విశ్వాసం ఏర్పడిందని ఇదే రాబోవు రాష్ట్ర సుపరిపాలనకు నాంది అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో విసిగి చెందిన రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నియంతృత్వ ధోరణితో ఘోరంగా విఫలమైన ముఖ్య నాయకులు ఓటమిని జీర్ణించుకోలేక రాజకీయ భవిష్యత్తు కోసం విజయ ఢంకా మోగించిన కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. మండల, పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పటిష్టమైన ప్రణాళిక అంకిత భావంతో చేసిన కృషి వల్ల పార్టీకి ఘనవిజయం దక్కిందని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర పార్టీ నాయకులు సొంత పార్టీలో చేరేందుకు తలుపులు తెరిచారని తెలుపుతూ అదే స్ఫూర్తితో ఎంఎల్ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో మండల వ్యాప్తంగా ఉన్న ఇతర ముఖ్య పార్టీ నాయకులు భారీగా కాంగ్రెస్ లోకి చేరబోతున్నట్లు ఆయన తెలిపారు. తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మండల పరిషత్తు,మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్స్ తో పాటు ఎంపీటీసీలు సర్పంచులు,వార్డు మెంబర్ ప్రతి విభాగంలో అన్ని కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని ప్రకటనలో పేర్కొన్నారు. కాగా మాజీ ఎంఎల్ఏ పైళ్ళ కూడా ఢిల్లీ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## సబర్బన్ బస్సులు నడపాలని రవాణా శాఖ మంత్రికి వినతి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లికి సబర్బన్ బస్సులు నడపాలని కోరుతూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంగళవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్‌కు అతి సమీపం పోచంపల్లి నుండి హైదరాబాద్‌కు, పోచంపల్లి నుండి భువనగిరి వరకు బస్సుల పరిమితి పెంచాలని కోరారు. సమయానికి బస్సులు రాక హైదరాబాద్‌కి ఉద్యోగ నిమిత్తం వెళ్లేవారికి, విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని సానుకూలంగా స్పందించి ఇక్కడి ప్రాంత ప్రజల యొక్క సమస్యలను అర్థం చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీనికి స్పందించిన మంత్రి ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీత సుధాకర్, నాయకులు రుద్ర చందు, పెంట నవీన్, చేరాల మహేందర్‌లు పాల్గొన్నారు.

## టియుఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా సురుపంగ గణేష్ నియామకం



**ప్రజాపక్షం / భువనగిరి రూరల్:** భువనగిరి నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులుగా సురుపంగ గణేష్‌ను నియమిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టోఫర్ ఆదేశాల మెరకు మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురుపంగ గణేష్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులకు నియోజకవర్గ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల బలోపేతానికి కృషి చేస్తానని గణేష్ అన్నారు. ఈ సమావేశంలో కదిరేణి స్వామి, మల్లం వెంకన్న, మంటి రమేష్, శంకర్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం నియామకం

**ప్రజాపక్షం/భువనగిరి:** భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నాపురం శ్రీశైలం నియమితులయ్యారు. మంగళవారం భువనగిరిలో బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ పూర్తి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా నన్ను నియామకం చేసినందుకు ముందుగా పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో యువ మోర్చా పట్టణ అధ్యక్షులుగా రెండుసార్లు యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, 16 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో పనిచేస్తున్న నాకు పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందించిన పెద్దలు జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథకి, పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాంకి నా మీద నమ్మకంతో ఈ బాధ్యత నాకు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నేను పార్టీ కోసం మరింత సమయాన్ని ఇచ్చి ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## బిజెపి మండల పట్టణ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** భారతీయ జనతా పార్టీ భూదాన్ పోచంపల్లి మండల, మున్సిపల్ నూతన కార్యవర్గ కమిటీలను మంగళ వారం ఏర్పాటు చేశారు. మండల కమిటీలో ఉపాధ్యక్షులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బైరు వెంకటేశ్ గౌడ్, కార్యదర్శులుగా సిద్దగోని బసవయ్యగౌడ్, కప్పల రవిగౌడ్, ఆవుల మచ్చెందర్ యాదవ్, గంగదేవి విజయ్ ముదిరాజ్, సోషల్ మీడియా ప్రతినిధిగా దూసరి జంగయ్యగౌడ్, కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు గుండ్ల రాజు యాదవ్ తెలిపారు. పట్టణ కమిటీలో ఉపాధ్యక్షులుగా చిటుకుల అంబదాస్, ఇడమోని అంజయ్య యాదవ్, ఒంటెద్దు సత్యం సైదుగాని స్వామి, ప్రధాన కార్యదర్శులుగా ఏలె శ్రీనివాస్, గొలనుకొండ ప్రభాకర్, సహాయ కార్యదర్శులుగా భారత లక్ష్మణ్, చేరాల లింగయ్య, భారత బాల్ రాజు, మూటపురం రవి, వంగూరి సిద్దు, విడెం సాయికుమార్, కోశాధికారిగా సీత లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు డబ్బీకార్ సాహెష్ తెలిపారు.

## రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం



**ప్రజాపక్షం /మోటకొండూర్:** మోటకొండూర్ మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంతుల తిరుమల్ రెడ్డి, మాజీ జడ్పిటీసీ కొంతం మోహన్ రెడ్డి, రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యములో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకము చేసి అభినందనలు తెలియచేశారు. రెడ్డి కార్పోరేషన్ కోసం అహర్నిశలు శ్రమించిన రెడ్డి సంఘం నాయకులకే రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు ఏంపల్ల మల్లారెడ్డి, ఎ.మోహన్ రెడ్డి, బి.చంద్రారెడ్డి, బాషి రెడ్డి, బంగారు రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరనారి మల్లు స్వరాజ్యం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు
జూలకంటి రంగారెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డు రాయనిగూడెంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు,తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు నిర్మించిన మల్లు స్వరాజ్యం స్మారక కళావేదికను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. ఈ తరానికి ఆమె ఒక స్ఫూర్తిన అని ఆమె పోరాటం అందరికి ఆదర్శమన్నారు. తుపాకి పట్టి నిజాంను గడగడలాడించిన వీరవనిత మల్లు స్వరాజ్యం అన్నారు. ఆడవాళ్ళు అబలలు కాదు సబలు అని నిరూపించిన యోధురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. బిజెపి,ఆర్ఎస్ఎస్ దుర్మార్గంగా తెలంగాణ రైతాంగ పోరాటానికి మతం రంగు వేస్తున్నారు. ఇది ఆనాటి అమరవీరుల త్యాగానికి ద్రోహం చేసినట్లునని బిజెపిపై మండిపడ్డారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వమైన లౌకికత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. దేశంలో బిజెపి మత సామరస్యాన్ని చెడగొట్టి మతోన్మాదాన్ని పెంచి పోషించాలన్నా కుట్రలను అడ్డుకోవడానికి లౌకికవాద శక్తులు,రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని కోరారు.దేశానికి బిజెపి ప్రమాదకరమైతే అత్యంత ప్రమాదకరమని దాని ఆర్ఎస్ఎస్ భావజాలం అన్నారు. నమ్మిన ఆశయం కోసం కోట్లాడిన వీరవనిత స్వరాజ్యమని ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. నాడు తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగిన దాడులను, ఘర్షణలు హత్యల నుండి పార్టీ క్యాడర్‌ను కాపాడిందన్నారు. ఏటి యువతకు ఆమె జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణలో మొట్టమొదటగా తుపాకి పట్టిన మహిళగా మల్లు స్వరాజ్యం కీర్తి ఘటించారన్నారు. మల్లు స్వరాజ్యమును పట్టిస్తే రూ.10వేలు బహుమతి ఇస్తానని ఆనాటి నైజాం ప్రకటించడం అంటే ఆమె ఎంత గొప్పగా పోరాడారో అర్థమవుతుందన్నారు. మహిళా ఉద్యమానికి మల్లు స్వరాజ్యం దిక్సూచిగా ఉందన్నారు. తన జీవితాంతం ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన మహా నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ పోరాటం జరిగితే అక్కడ మల్లు స్వరాజ్యం ప్రత్యక్షమయ్యే వారని గుర్తు చేశారు. చట్ట సభలకు వన్నె తెచ్చిన మహానేత మల్లు స్వరాజ్యం అన్నారు. ప్రస్తావిస్తే అధికార పార్టీ నాయకులు హడలిపోయేవారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధిలో మల్లు స్వరాజ్యం ప్రముఖపాత్ర పోషించారన్నారు. మహిళ అయినప్పటికి పురుషులతో ఏ మాత్రం తీసుకోని విధంగా పనిచేశారన్నారు. నిస్వార్థంగా ఈ ప్రాంత ప్రజల మనస్సు దోచుకున్న నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. నేడు దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు ప్రతి మహిళా మల్లు స్వరాజ్యం కావాలని పిలుపునిచ్చారు. స్వరాజ్యం అంటే వ్యక్తి కాదు మహాశక్తి ఆమె ఒక ఉద్యమ కిరణం అని అన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్య కళామండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ రాజకీయ నాయకురాలు పాదూరి కరుణ,సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి , సిపిఎం పట్టణ కార్యదర్శి మేకనపోయిన శేఖర్, 11వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ధ్యక్షులు ఎల్గూరి వెంకటేశం, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ముత్యాల పిచ్చయ్య, ప్రముఖ న్యాయవాది మల్లు కపోతంరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు మల్లు వెంకటరామిరెడ్డి, పాఠశాల హెచ్ఎం కాసర్ల వీరారెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు మందడి రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి కామల్ల లింగయ్య, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శులు మాణిక ఎల్లయ్య, నారాయణ, వీరారెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పాటించాలి




**ప్రజాపక్షం / బీబీనగర్ :** దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలని ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నూతన పనులకు ప్రారంభించరాదని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. గ్రామాల్లో వేసవి కాలములో మంచినీటి కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన పంచాయతీ అధికారులను కోరారు. అదేవిధంగా ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఐకెపి కేంద్రం ఏర్పాటు చేయాలని గత కొన్ని రోజులుగా కోరుతున్నప్పటికీ ఉన్నతాధికారులు స్పందించక పోవడం వచ్చే సీజన్లో రైతులకు ఇబ్బంది కలగకుండా దాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో తాసిల్దార్ ఏం.శ్రీధర్, ఎంపీడీవో కే.శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ ఎండి.మాజీద్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి భానుచందర్, ఎంపీటీసీలు శ్రీవాణి, గుంటిమీది అండాలు, భీమ్లా నాయక్, పంచాయతీరాజ్ ఏఈ నరసింహారెడ్డి, విద్యుత్ ఏఈ మనోహర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికలు జరిగేలా ప్రతిఒక్క పౌరుడు సహకరించాలి



**ప్రజాపక్షం / చింతలపాలెం (మేళ్లచెర్వు) :** రాబోయే పార్లమెంట్‌లో శాంతియుతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతిఒక్క పౌరుడు సహకరించాలని కోదాడ రూరల్ సిఐ రజితరెడ్డి అన్నారు.మంగళవారం మేళ్లచెర్వు మండల కేంద్రంలో సిఐఎస్ఎఫ్,పోలీస్టేషన్ సిబ్బందితో కలసి ఫ్లాగ్ మార్చ్‌తో పాటు పోలీస్ కవాతు నిర్వహించారు.అనంతరం ఆమె సిబ్బందితో కలసి మండల కేంద్రంలోని హుజూర్‌నగర్ క్రాస్‌రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహించారు.కార్యక్రమంలో ఎస్ఐ పరమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపి ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపు తథ్యం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ జిల్లా పార్లమెంట్ స్థానాలలో బిఆర్ఎస్ గెలుపు తథ్యం అని మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో భారాసా రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్ అన్నారు. గత వారం మండల పరిధిలోని భారాసాకు చెందిన కొంత మంది మాజీ సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీకి ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు. మధ్యలో వచ్చిన వారు మధ్యలోనే వెళ్లిపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలం అయిందని విమర్శించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు,ఉచిత కరెంట్ బిల్లులు రాక ప్రజలు ఇబ్బంది పడుతుండడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు కుటుంబాలు గడవక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం చేకూరదని అన్నారు. ఈ సమావేశంలో భారాసా యువజన అధ్యక్షుడు రమావత్ తులసిరామ్‌నాయక్, గుమ్మడవల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, పెద్దిశెట్టి సత్యం, పాండునాయక్, భారాసా నాయకులు రావుల వెంకటయ్య, తోటపల్లి శ్రీనివాస్, దాచేపల్లి నరేందర్, బోడ యాదగిరి, ఏరుకొండ చంద్రయ్య, పేర్వాల వెంకటయ్య, కర్నెకంటి రజిని కాంత్, ఇస్లావత్ గోవింద్, వరికుప్పల పాండు, యాదయ్య, పంది వెంకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలకు పాలకవర్గం సహాయ సహకారాలు

మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీలరమేష్

**ప్రజాపక్షం / కోదాడ:** పట్టణంలో వైభవంగా జరిగే కోదండరామ స్వామి ఆలయ పునర్‌నిర్మాణంలో భాగంగా జరిగే విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలకు కోదాడ మున్సిపల్ పాలకవర్గం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీలరమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని నాగుబండి రామ్మూర్తినగర్‌లో యాగశాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. లోక కళ్యాణం కోసం జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. మంత్రి ఉత్తమ్,పద్మావతిరెడ్డిల సహకారంతో పట్టణంలోని అన్ని ఆలయాలకు పునర్‌వైభవం తెస్తామన్నారు. బుధవారం జరిగే మహా అన్నదాన కార్యక్రమానికి తమ సిబ్బంది సహకారాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నాగుబండి రంగా,ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికలలో భాగంగా వాహనాల తనిఖీలు



**ప్రజాపక్షం / చింతలపాలెం :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.మంగళవారం రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైనమండలంలోని బుగ్గమాదారం వద్ద ఎస్ఐ సైదిరెడ్డి పోలీస్ సిబ్బందితో కలసి వావానాలను తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియామవళి ముగిసేవరకు వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ తెలిపారు. అన్నివర్గాల ప్రజలు నియామవళి పాటించాలని, వాహన తనిఖీల్లో పరిమితికి మించి నగదు పట్టుబడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ స్పష్టం చేశారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం



**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మంగళవారం శాలిగౌరారం మండల పరిధిలోని రామంజపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని నగేష్ తండ్రి బత్తిని అబ్బయ్య ఇటీవల మరణించారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం చిత్తలూరు , వంగమర్తి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏ కష్టం వచ్చినా పార్టీ ఆదేశాల మేరకు వారి సమస్యలను తీరుస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, బండారు మల్లయ్య ,బెల్లి వీరభద్రం, దండెంపల్లి రామనర్సయ్య,వేముల గోపీ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్ల సీజ్

**ప్రజాపక్షం / చింతలపాలెం:** మండలంలోని కృష్ణానది ఒడ్డున చైన్ మిషన్‌తో మట్టిని తవ్వి ఎలాంటి అనుమతులు లేకుండా మూడు టిప్పర్‌లలో మట్టిని తరలిస్తురన్నా సమాచారం మేరకు మంగళవారం డిఎఫ్ఓ సతీష్‌కుమార్,తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి, రేంజ్ ఆఫీసర్స్ లక్ష్మీ పతిరావు,గౌతమ్,సెక్షన్ ఆఫీసర్ ప్రేమజ్యోతి, ఫారెస్ట్ సిబ్బంది ప్రదీప్, శ్రీనివాస్, వినోద్, వెంకన్న, పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకుని మూడు టిప్పర్‌లను సీజ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అక్రమంగా మట్టి రవాణా వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## వాహనాల తనిఖీలో రూ.4,76,900ల నగదు స్వాధీనం

**ప్రజాపక్షం / కోదాడ రూరల్:** లోక్ ఎన్నికల్లో భాగంగా అంతరాష్ట్ర చెక్ అయిన మండలంలోని రామాపురం క్రాస్ రోడ్డు వద్ద కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది కలసి విజయవాడ నుండి హైదరాబాద్ వెపు వెళ్తున్న వాహనాల తనిఖీలు నిర్వహించగా తనిఖీల్లో రూ.4,76,900లు స్వాధీనం చేసుకుని ప్రత్యేక విభాగం ఎస్ఎస్‌టీం అధికారి ఎల్.విజయ్‌కుమార్‌కు అప్పగించినట్లు ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

## ఇంజనీరింగ్ విభాగాల కింద జరుగుతున్న పనుల వివరాలను సమర్పించాలి

**ప్రజాపక్షం / నల్లగొండ టౌన్ :** జిల్లావ్యాప్తంగా ఆయా ఇంజనీరింగ్ విభాగాల కింద జరుగుతున్న పనులు,ప్రస్తుత పరిస్థితి పై పూర్తి వివరాలను సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఇంజనీరింగ్ అధికారులతో కోరారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశమందిరంలో అన్ని శాఖల ఇంజనీరింగ్‌అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా చేయాల్సిన పనులు, చేయకూడని పనులపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణ చందర్ , స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలోని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ఎన్నికలు జరగనుండగా ఇందుకు నియమించబడిన 21 మంది నోడల్ ఆఫీసర్లు సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్డీవో జి.శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన నోడల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ, కేంద్ర నిర్వహణ, ఒక నోడల్ అధికారి, ఈవీఎంలు మరొకరు, స్ట్రాంగ్ రూమ్, ఎన్నికల శిక్షణ ఒకరు, వసతి సౌకర్యాలు, మాన్ పవర్, హెల్ప్‌లైన్, వైద్య సహాయం ఇలా 21 మందికి బాధ్యతలు అప్పగించామని అప్పగించిన బాధ్యతలను అంకితభావం, శ్రద్ధగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ మండల పరిధిలో ఎంపీడీవో, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమీషనర్ ఎంసీసీ టీంలను నిర్వహిస్తారని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పర్యవేక్షిస్తున్నారని అన్నారు. దశల వారీగా ఆయా అధికారులకు, బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రదర్శనలకు అనుమతి లేకుండా నిర్వహించరాదన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 2,30,334 మంది ఓటర్లుండగా ఇప్పటి వరకు 263 పోలింగ్ కేంద్రాలు ఉండగా దామరచర్లలో ఒక కేంద్రాన్ని పెంచడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు హరిబాబు, శ్రీనివాస్‌శర్మ, డీపీవో లక్ష్మీ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఎస్ఎ జానిషరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలం కిష్టాపురం శివారు అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని భూక్యా నాగునాయక్(22) మృతిచెందగా రత్నావత్ దావీద్ తీవ్ర గాయాలపాలయ్యాడు. దామరచర్ల మండలం లావూరిబిక్యాతండాకు చెందిన నాగునాయక్ శుభకార్యాలకు డెకరేషన్ పనులు నిర్వహిస్తుంటాడని, అతని వద్ద సహాయకుడిగా బాలాజీనగర్‌తండాకు చెందిన స్నేహితుడు దావీదు పనిచేస్తూ ఉంటాడని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ కె.నరేష్ తెలిపారు. డెకరేషన్ సామాను కోసం సోమవారం మిర్యాలగూడకు వెళ్లి తిరిగి రాత్రి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా కిష్టాపురం సమీపంలో గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి బలంగా వారిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో నాగునాయక్ అక్కడికక్కడే మృతిచెందగా దావీదును మెరుగైన చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఆసుపత్రికి తరలించారు. మృతుని బావ ధరావత్ సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మంగళవారం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## ఘనంగా వేణుగోపాల స్వామి కళ్యాణం



ప్రజాపక్షం/ మునుగోడు: మండలంలోని కిష్టాపురం గ్రామంలో మంగళవారం ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నల్లగొండ డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చౌటుప్పల్ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డితో కలిసి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత సంచాలకులు దేవిరెడ్డి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఆ గ్రామ ఎంపిటిసి భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మునుకుంట్ల కృష్ణయ్య,సురిగి నరసింహా గౌడ్, బోయ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర జెండాకు వెలుగుల రూపం... మల్లు స్వరాజ్యం

ప్రజాపక్షం/ నార్కట్ పల్లి : ఎర్ర జెండాకు వెలుగుల రూపం ఆమె జీవితమే ఒక విప్లవప్రవాహం తెలంగాణ సాయుధ పోరాట యోధ తుపాకీచేతబట్టిన తొలిమహిళ మల్లు స్వరాజ్యం అని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పేర్కొన్నారు. మండలకేంద్రంలోమంగళవారం మల్లు స్వరాజ్యం వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరు. ఈ కార్యక్రమంలో చింతపల్లి బయన్న, ఆమనగంటి ఐలయ్య, ఎల్లయ్య దుర్గయ్య ఉపేందర్, దుర్గయ్య, నరసింహ పాల్గొన్నారు.

## మహిళా పోరాటపటిమను చాటిన స్వరాజ్యం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నైజాంలకు ఎదురొడ్డి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి దేశానికే కాదు ప్రపంచానికే మహిళా పోరాటపటిమను చాటి చెప్పిన ఆదర్శమూర్తి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు, మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యమని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ రోడ్డు లోని సత్యవతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎంవి ఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మాట్లాడారు. మోకాళ్ళ చిప్ప మార్పిడి ఆపరేషన్ చేసిన డాక్టర్ మల్లు అరుణ్ కుమార్ రెడ్డి తో పాటు డాక్టర్ రామ్ మోహన్ బృందాన్ని అభినందించారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో నలుగురికి ఉచితంగా మోకాళ్ల చిప్ప మార్పిడి ఆపరేషన్ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఎంతో ఖరీదైన వైద్యాన్ని కార్పొరేట్ స్థాయిలో నల్లగొండలో ఈ ఆపరేషన్లు చేయడం గర్వకారణం అన్నారు. ఉన్నతమైన కుటుంబంలో పుట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆమె జీవితమంతా పేద ప్రజల కోసమే కృషి చేసిందని అన్నారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం చేస్తున్న సేవలను అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ళ చిప్ప ఆపరేషన్ అనంతరం డాక్టర్ మల్లు అరుణ్ కుమార్ రెడ్డి, ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కినపల్లి మీనయ్య, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రామ్ మనోహర్, విజ్ఞాన కేంద్రం కార్య నిర్వాహక కార్యదర్శి పి నర్సిరెడ్డి, సూరపల్లి సత్యనారాయణ, డాక్టర్ రాం మనోహర్, డాక్టర్ చైతన్య, కంప్యూటర్ ఫ్యాకల్టీ శంకర్, అక్కినపల్లి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అణువు అణువులో దేవుడు ఉంటాడు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ప్రతి అణువణువులో దేవుడు ఉంటాడని శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి పేర్కొన్నారు. సోమవారం రాత్రి నల్లగొండ మండలంలోని రాములబండ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన నూతన రథాన్ని ప్రారంభించారు. రాములబండ గ్రామంలో శ్రీ సీతారాముల దేవాలయం అత్యంత ప్రాచీన దేవాలయం అని సుమారు రెండు, మూడు వందల సంవత్సరాల క్రితమే ఈ దేవాలయం నిర్మించినట్లు తెలుస్తుందన్నారు. దోమలపల్లి వంశస్థులు ఈ పురాతన దేవాలయాన్ని నాలుగు తరాల వంశస్థులు స్వామివారి సేవలో రాములబండ గ్రామం చిన్న గ్రామమైన సేవా భక్తితో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమలపల్లి ప్రభాకర్ రావు, దోమలపల్లి అమరేందర్ రావుల కుటుంబ సభ్యులు, దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## మతోన్మాద బిజెపిని ఎంపి ఎన్నికల్లో ఓడించాలి

ప్రజాపక్షం / మునుగోడు: మతోన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు చేసే ప్రయత్నాలను కార్మికులు,కర్షకులు, ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం బండ శ్రీశైలం,మిర్యాల భరత్,వరికుప్పల ముత్యాలు,యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య , సాగర్ల మల్లేష్ , కొంక రాజయ్య , రాములు తదితరులు ఉన్నారు.

## పర్యావరణ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కోరుతూ ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం (ఐఈఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయంలో పర్యావరణ ఇంజనీర్ పి సురేష్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పర్యావరణ అంశాలతో కూడిన ప్రకృతి దినాలను పొందుపరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్యకర్త జీడిమెట్ల రవీందర్ ,సహాయ పర్యావరణ ఇంజనీర్ ఎండి సజీనా బేగం, సహాయ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.పురుషోత్తం రెడ్డి, డాక్టర్ యం.రామకృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది రహీమ, కె.నాగరాజు, విజిత, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడిలో పోషకాలు సక్రమంగా తీసుకోవాలి



ప్రజాపక్షం/మర్రిగూడ: అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహార పదార్థాలను తీసుకొని సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యశోద అన్నారు. మండల పరిధిలోని తూర్పు తండా అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికమైన ఆహారంతో పాటు చిరు ధాన్యాలను అందించడం జరుగుతుందని, క్రమం తప్పకుండా రోజువారిగా అంగన్వాడి కేంద్రాలకు వచ్చి వాటిని తీసుకోవాలని సూచించారు. అనంతరం చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మీ , శోభారాణి, ఆశా కార్యకర్తలు, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.